

మరణాల నిరోధంపై దృష్టి సారించాలి: కలెక్టర్

పార్వతీపురం, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి): రక్తహీనత గల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. పదేళ్లలోపు పిల్లల మరణాల రేటు తగ్గించేందుకు రక్తహీనత నివారణపై దృష్టి సారించాలన్నారు. గ్రామస్థాయి నుంచి పర్యవేక్షణ పక్కా గా ఉండాలని స్పష్టం చేశారు. గర్భిణులు, బాలింతలు, రక్తహీనత కలిగిన వారు, బరువు తక్కువ, వయస్సుకు తగిన ఎత్తు లేనివారు పౌష్టికాహారం తినే విధంగా చూడాలని తెలిపారు. డీఎంహెచ్‌వో జగన్నాథరావు పాల్గొన్నారు.


బలవంతపు రాజీనామాలు

వైసీపీ నాయకులు ఎక్కడికక్కడే గ్రామ, వార్డు వలంటీర్లతో సమావేశాలు నిర్వహించి రాజీనామాలు చేయాలని వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ కోసం పని చేయాలని వారిని బలవంతం చేస్తున్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత రాజీనామా చేసిన అందరినీ మళ్లీ వలంటీర్లగా తీసుకుంటున్నామని చెబుతున్నారు. కానీ, వారి మాటలను వలంటీర్లు నమ్మడం లేదు. వలంటీరు పోస్టులకు రాజీనామా చేయడం లేదు. చంద్రబాబు కల్పించిన భరోసాతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి పరోక్షంగా మద్దతు తెలుపుతున్నారు. అయితే, వైసీపీతో అంటకాగే వలంటీర్ల ముసుగులో ఉన్న ఆ పార్టీ కార్యకర్తలు మాత్రమే రాజీనామాల పేరిట డ్రామాలు ఆడుతున్నారు.

- వలంటీర్లపై వైసీపీ నాయకుల ఒత్తిడి
- పార్టీ కోసం పని చేయాలని బలవంతం
- తలొగ్గని వలంటీర్లు
- చంద్రబాబు ఇచ్చిన భరోసాతో ఆనందం

(పార్వతీపురం ఆంధ్రజ్యోతి)

ఈ ఎన్నికల్లో గ్రామ, వార్డు వలంటీర్లను పావులుగా ఉపయోగించుకోవాలని వైసీపీ నాయకులు కుటిల ప్రయ త్నాలు చేస్తోన్నారు. రాజీనామాలు చేయాలని వలంటీర్లపై ఒత్తిడి తెస్తున్నారు. కానీ, పార్వతీపురం మన్యం జిల్లాలో మాత్రం వైసీపీ నేతల ఒత్తిడికి వలంటీర్లు తలొగ్గడం లేదు. జిల్లాలో సుమారు 5వేల మంది గ్రామ, వార్డు వలంటీర్లు ఉన్నారు. వీరిలో 120 మందే రాజీనామా చేశారు. వీరంతా వలంటీరు ముసుగులో ఉన్న వైసీపీ కార్యకర్తలే. వీరఘట్టం, కురుపాం తదితర మండలాల పరిధిలో ఉన్న ఒకటి రెండు పంచాయతీల నుంచి మాత్రమే వలంటీర్లు ఇటీవల రాజీనామా చేశారు. వీరు మినహా ఎవ రూ రాజీ నామాలు చేయలేదు.



చంద్రబాబు భరోసా..

వలంటీర్లలో చాలామంది డిగ్రీలు పాసైన వారు కూడా ఉన్నారు. వీరికి కేవలం రూ.5 వేలు గౌరవ వేతనం మాత్రమే వైసీపీ ప్రభుత్వం చెల్లించి అన్ని పను లు చే యిం చు కుంటుంది. దీన్ని అనేకమంది వలంటీర్లు జీర్ణించుకోలే కపోతున్నారు. అయినప్పటికీ బయటకు చెప్పుకోలేని పరిస్థితి. ఈ నేప థ్యంలో ఉగాది పర్వదినాన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని వలంటీర్లకు భరోసా కల్పించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడగానే వలంటీర్ల పారితోషికాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలుకు పెంచుతామని హామీ ఇచ్చారు. తాము వలంటీరు వ్యవస్థకు వ్యతిరేకంగా కాదని, వలంటీర్లు ప్రజలకు సేవ చేయాలని, రాజకీయ పార్టీలకు కాదని చెప్పారు. వైసీపీకి దూరంగా ఉండాలని, ప్రలోభాలకు లొంగవద్దని తెలిపారు. చంద్రబాబు ప్రకటనతో వలంటీర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నాయకులు ఎంత ఒత్తిడి చేస్తున్నా రాజీనామా చేసేందుకు అంగీకరించడం లేదు. చంద్రబాబుతోనే తమ భవిష్యత్తు అంటూ పరోక్షంగా టీడీపీకి మద్దతు పలుకుతున్నారు.



ఇక్కడ వృథా.. అక్కడ వ్యథ

- ఒట్టిగడ్డ పైపులైన్‌కు నిత్యం లీకులు



వీరఘట్టం పట్టణంలోని స్టేట్‌బ్యాంకు సమీపంలో పైపులీక్ కావడంతో వృథాగా పోతున్న తాగునీరు



కూరాకులవీధిలో కొళాయి నీరు రావడం లేదని చూపుతున్న మహిళ

వీరఘట్టం, ఏప్రిల్ 10: వీరఘట్టం మేజర్ పంచాయతీలో ఒట్టిగెడ్డ పైపులైన్లు నిత్యం మరమ్మతులకు గురవుతున్నాయి. ఏదో ఒక చోట పైపులైన్లు లీకై తాగునీరు వృథాగా పోతుంది. ఓ వైపు నీరు లేక ఒట్టిగెడ్డ అడుగంటింది. అరకొరగా ఉన్న నీటిని పొదుపుగా వాడాల్సి ఉన్నా అధికారుల పర్యవేక్షణ లోపంతో పైపులైన్లు లీక్ కావడంతో తాగునీరు వృథాగా పోతుంది. వీరఘట్టం పట్టణంలో 3,586 కుటుంబాలకు చెందిన 14,315 మంది ప్రజలకు ప్రధాన తాగునీటి వనరు ఒట్టిగెడ్డ. అయితే, అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లే కూరాకుల వీధిలో పైపులైన్ నుంచి పూర్తిస్థాయిలో తాగునీరు రావడం లేదని స్థానిక మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి పైపులైన్ నుంచి నీరు వృథా కాకుండా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై వీరఘట్టం మేజర్ పంచాయతీ ఈవో ఎస్ఏసీ పి.రాము వివరణగా కోరగా.. పైపులైన్ మరమ్మతులు చేపడతామని, తాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తామని తెలిపారు.



ఒట్టిగెడ్డలో నీరు లేని దృశ్యం

ధర లేక గగ్గోలు

- కొండచీపుర్ల ధరలు పతనం
- కొనుగోలు నిలిపేసిన జీసీసీ
- ఆందోళనలో గిరిజనులు



సీతంపేట వారపు సంతకు కొండచీపుర్లను తెచ్చిన గిరిజనులు

సీతంపేట, ఏప్రిల్ 10: ఏజెన్సీలో గిరిజనులు కొండపోడుపై విరివిగా సాగు చేస్తున్న కొండ చీపుర్ల ధరలు ఒక్కసారిగా తగ్గిపోయాయి. దీంతో గిరిజనులు గగ్గోలు పెడుతున్నారు. ఒకపక్క గిరిజన సహకార సంస్థ(జీసీసీ), మరోపక్క మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులు ఆశించిన స్థాయిలో కొండ చీపుర్లను కొనుగోలు చేయకపోవడంతో ధరలు పతనమయ్యాయి. మండలంలో 10 వేల ఎకరాల్లో కొండచీపుర్లను గిరిజనులు సాగు చేస్తున్నారు. గతంలో ఒక కొండచీపురు రూ.50 నుంచి రూ.60 వరకు పలికేది. ప్రస్తుతం రూ.30 నుంచి రూ.35 వరకు ధర పలుకుతుంది. అయినా వ్యాపారులు కొనుగోలు చేయడం లేదని గిరిజనులు వాపోతున్నారు. గిరిజన సహకార సంస్థ కూడా అరకొరగానే కొనుగోలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదటి రకం రూ.45, రెండో రకం రూ.40, మూడో రకం రూ.35కు జీసీసీ కొనుగోలు చేస్తుంది. అయితే గత నెల రోజులుగా కొనుగోలును జీసీసీ నిలిపివేయడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. వన్‌దన్ వికాస్ కేంద్రాల ద్వారా కొండచీపుర్లను కొనుగోలు చేయాల్సి ఉన్నా వారు కూడా ముందుకు రాకపోవడంతో రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులు ఆవేదన చెందుతున్నారు. గతంలో కొండచీపుర్ల ద్వారా ఒక్కొక్క గిరిజన కుటుంబం ఏడాదికి రూ.లక్షకు పైగా ఆదాయం పొందేది. ప్రస్తుతం ఆ పరిస్థితి కానరావడం లేదు. పట్టణ ప్రాంతాల్లో కొండచీపుర్లకు మంచి డిమాండ్ ఉండడంతో వ్యాపారులు పెద్ద ఎత్తున మన్యం కొండ చీపుర్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించేవారు. అయితే ఇటీవల కాలంలో వ్యాపారులు కొండచీపుర్ల కొనుగోలుకు ఆసక్తి కనబర్చకపోవడంతో ధర ఒక్కసారిగా పతనమైంది. దీని మూలంగా కొండచీపుర్లు చెల్లని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై గిరిజన సహకార సంస్థ మేనేజర్ దాసరి కృష్ణ మాట్లాడుతూ.. 'జీసీసీ ద్వారా ఇప్పటివరకు పది వేల కొండచీపుర్లను కొనుగోలు చేశాం. ఇంకా కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకుంటామని' తెలిపారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

- కొఠియా ఓటర్లకు ఆర్వో విష్ణుచరణ్ విజ్ఞప్తి

సాలూరు రూరల్, ఏప్రిల్ 10: కొఠియా ఓటర్లు ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సాలూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, పార్వతీపురం ఐటీడీఏ పీవో సి.విష్ణుచరణ్ విజ్ఞప్తి చేశారు. సాలూరులో బుధవారం ఎన్నికల సెక్టార్, బూత్‌స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొఠియా ప్రాంత ఓటర్ల గురించి మాట్లాడారు. కొఠియాలో స్వేచ్ఛయుత ఎన్నికల విషయమై ఏపీ, ఒడిశాల్లోని పార్వతీపురం, కోరాపుట్ జిల్లాల అధికారులు చర్చించినట్లు చెప్పారు. ఓటర్లు తమ ఇష్టమైన రాష్ట్రంలో ఓటు వేస్తారన్నారు. ఇది గతం నుంచి కొనసాగుతు వస్తుందన్నారు. దీని కోసం ఇరు జిల్లాల యంత్రాంగాలు ఏర్పాట్లు చేస్తాయన్నారు. ఈ విషయమై సంబంధిత బూత్, గ్రామ రెవెన్యూ అధికారులు శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి సెక్టార్ అధికారి తన పరిధిలో పోలింగ్ కేంద్రాలు, రూట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన పెంచుకోవాలన్నారు. వాహన రాకపోకలు, ఇతర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని తెలిపారు. ఈ నెల 12, 13, 15 తేదీల్లో నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంపై సమీక్షించారు. శిక్షణ కార్యక్రమం నిర్వహించే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు. అనంతరం దండిగాం అంతర్‌రాష్ట్ర ఎన్నికల చెక్‌పోస్టును పరిశీలించారు. కార్యక్రమంలో ఏఆర్వో సింహాచలం, ఆర్ఐ జగదీశ్వరరావు, ఎన్నికల డీటీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న పీవో విష్ణుచరణ్

పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్

సీతంపేట/పాలకొండ, ఏప్రిల్ 10: పోలింగ్ కేంద్రాల వద్ద మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. బుధవారం సీతంపేట పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. రికార్డులు, సీడీ ఫైల్స్ తనిఖీ చేశారు. అలాగే, పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ వద్ద భ ద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు భద్రపరిచేందుకు అనుసరిస్తున్న ప్రణాళికలు, సీసీ కెమెరాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అన్ని సమస్యాత్మక గ్రామాల్లోనూ ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాలన్నారు. సాధారణ, సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామస్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి బైండోవర్ నమోదు చేయాలని ఆదేశించారు. బైండోవర్ చేసిన వ్యక్తులను తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి మంచి ప్రవర్తన కోసం బాండ్లను తీసుకోవాలని సూచించారు. రాజకీయపార్టీల ప్రచారాలకు ఇచ్చే అనుమతులను స్టేషన్‌లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి, పాలకొండ సీఐ ఎం.చంద్రమౌళి, సీతంపేట ఎస్ఐ జగదీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను పక్కాగా పాటించాలి: ఆర్వో

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు పక్కగా పాటించాలని పాలకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కల్పనాకుమారి అన్నారు. బుధవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నామినేషన్ వేసేటప్పుడు నిబంధనల్లో పేర్కొన్న అన్ని పత్రాలను పొందుపర్చాలని సూచించారు. అదే విధంగా రాజకీయ పార్టీల ప్రచారాలకు సంబంధించి ముందస్తుగానే రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. లేదంటే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తహసీల్దార్లు, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



పాలకొండలోని స్ట్రాంగ్‌రూమ్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ



జ్వర పీడితులతో కిటకిటలాడుతున్న జనరల్ వార్డు

జిల్లా ఆస్పత్రికి రోగుల తాకిడి

- పెరుగుతున్న జ్వర పీడితులు

పార్వతీపురంటౌన్, ఏప్రిల్ 10: తీవ్రమైన ఎండలకు పార్వతీపురం మన్యం జిల్లాలో జ్వర పీడితుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. మన్యం జిల్లా కేంద్రాసుపత్రిలో రోజుకు 500 మంది 700 రోగులు వైద్య చికిత్స కోసం వస్తుంటే అందులో 50 మందికిపైగా వైరల్, మలేరియా, తదితర జ్వర పీడితులు ఉంటున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. దీంతో జిల్లా ఆసుపత్రిలోని జనరల్ వార్డులు కిటకిట లాడుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండల వల్ల జ్వరపీడితులు పెరిగే అవకాశం ఉండడంతో జిల్లా వైద్యాధికారులు తమ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. గత రెండు, మూడు రోజులుగా జ్వర పీడితుల సంఖ్య పెరగడంతో సిబ్బంది సేవలు పెంచినట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి తెలిపారు.



కన్నపుదొరవలసలో ఏనుగుల గుంపు



కన్నపుదొరవలస - సుభద్రవలస గ్రామాల మధ్య సంచరిస్తున్న ఏనుగులు

జియ్యమ్మవలస, ఏప్రిల్ 10: మండలంలోని కన్నపుదొరవలసలో ఏనుగులు తిష్ట వేశాయి. గత నాలుగు రోజులుగా గవరమ్మపేట, బాసంగి పంచాయతీల్లో సంచరించిన గజరాజులు మంగళవారం అర్ధ రాత్రి కన్నపుదొరవలస పంచాయతీ సుభద్రమ్మవలస సమీపంలోని తోటపల్లి - కురుపాం స్టేట్ హైవేపై తిష్ట వేశాయి. బుధవారం ఉదయం సుభద్రమ్మవలస, కన్నపుదొరవలస గ్రామాల మధ్య పంటలను కొంతమేర నాశనం చేశాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో చెట్ల కింద సేదతీరుతూ అక్కడక్కడే తిరుగుతున్నాయి. అయితే ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆయా గ్రామాల ప్రజలతో పాటు పెదమేరంగి పంచాయతీలో రామినాయుడువలస, పెదమేరంగి కూడలి, గవరమ్మ పేట, తదితర గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతం నుంచి శాశ్వతంగా ఏనుగుల గుంపును తరలించాలని రైతులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఎటువంటి హాని జరగకుండా ట్రాకర్స్ తగు చర్యలు తీసుకున్నారు.

అన్నం.. పప్పుచారుతో సరి

● ఎండీఎంలో కనుమరుగవుతున్న పౌష్టికాహారం ● గుడ్డు, చిక్కీ లేకుండానే మధ్యాహ్న భోజనం



చేపలకంచేరులోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో చిక్కీలు లేని దృశ్యం

భోగాపురం, ఏప్రిల్ 10: మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు పడు తున్నాయి. విద్యార్థులకు బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్తున్న ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైపోయింది. వారం రోజులుగా గుడ్డు, చిక్కీ లేకుండానే మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. దీంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు విద్యార్థులకు బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం, నాయకులు చెబుతున్నప్పటికీ అసలు పాఠశాలల్లో మోనూ సక్రమంగా అమలవుతుందో, ఆహార పదార్థాలు పాఠశాలలకు చేరుతున్నాయో లేదో, విద్యార్థులకు భోజనాలు సక్రమంగా ఏర్పాటు చేస్తున్నారా అన్న విషయాలను పరిశీలించే దిక్కులేకుండా పోయింది. దీంతో విద్యార్థులకు మోనూ ప్రకారం భోజనం అందడం లేదు. అయితే బలమైన పౌష్టికాహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుందేగాని పలు ఆహార పదార్థాలు లేకుండానే మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. శనివారం మినహాయించి ప్రతి రోజూ మధ్యాహ్న భోజనంలో గుడ్డు అందజేయవలిసి ఉండగా గత నాలుగురోజుల నుంచి మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు గుడ్డు పెట్టడం మానేశారు. సోమవారం, బుధవారం, శుక్రవారం ఇలా వారంలో మూడు రోజుల పాటు మధ్యాహ్న భోజనంలో చిక్కీ పెట్టవలిసి ఉండగా గత మూడు రోజులుగా విద్యార్థులకు పెట్టడంలేదు. సుమారుగా జిల్లా అంతటా ఇదే పరిస్థితి ఉంది. విద్యార్థులకు బలమైన ఆహారం అందించాల్సి ఉండగా గుడ్డు, చిక్కీ లేకుండానే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడంతో పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మోనూ సక్రమంగా అమలు కాకపోవడం, విద్యార్థులకు చిక్కీలు పెట్టకపోవడంపై ఉపాధ్యాయులను అడగ్గా సరకులు రావడంలేదని, అందుకే పెట్టడంలేదంటూ సమాధానం ఇస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో కేవలం అన్నం, పప్పుచారు తప్ప ఏమీ ఉండడంలేదు. దీంతో చాలా మంది విద్యార్థులు పాఠశాలల్లో భోజనం చేయకుండానే ఇంటి ము ఖం పడుతున్నారు. దీనిపై పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాటలు చెబుతుందేగాని చెప్పి న విధంగా క్షేత్రస్థాయిలో అమలు చేయడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మధ్యాహ్న భోజనంలో గుడ్డు, చిక్కీ ఉండే విధంగా చూడాలని విద్యా ర్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై మండల విద్యాశాఖాధికారి ఎం.రమణమూర్తిని వివరణ కోరగా సరఫరా లేకపోవడంతో పాఠశాలల్లో విద్యార్థులకు చిక్కీలు పెటడంలేదని తెలిపారు.



పైడితల్లమ్మను తాకిన సూర్యకిరణాలు

విజయనగరం-రూరల్: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం పైడితల్లమ్మ వనంగుడిలో బుధవారం సూర్యకిరణాలు అమ్మవారి గర్భగుడిలోని మూలవిరాట్‌ను తాకాయి. దీన్ని తిలకించిన భక్తులు.. తన్మయత్వంతో పులకించారు. ఆలయ అర్చకులు సూర్యకిరణాలు అమ్మవారిని తాకటంతో భక్తులకు ఎంతో శుభకరమన్నారు.

శిక్షణ కోసం ఈవీఎంల కేటాయింపు



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నెల్లిమర్ల: ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కోసం ఈవీఎంల కేటాయింపు జరిగింది. స్థానిక ఈవీఎం గోదాముల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ నాగలక్ష్మి బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో నియోజకవర్గానికి పది ఈవీఎంల వంతున అందించనున్నారు. వీటిలో ఐదు ఈవీఎంలను అసెంబ్లీ ఎన్నికలకు, మరో ఐదు మిషన్లను పార్లమెంటు ఎన్నికలకు శిక్షణ కోసం వినియోగిస్తారు. వీటి ద్వారా ఎన్నికల అధికారులకు ప్రత్యక్షంగా శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డీఆర్వో ఎస్‌డీ అనిత, ఆర్డీవో ఎంవీ సూర్యకళ, ఈవీఎంల నోడల్ అధికారి బి.ఉమాశంకర్, డీఆర్డీఏ పీడీ ఎ.కల్యాణ్‌చక్రవర్తి, ఎన్నికల సూపరింటెండెంట్ ప్రభాకర్, నెల్లిమర్ల తహసీల్దార్ ధర్మరాజు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సముద్రపు రామారావు, నర్సింహారావు, లెంక అప్పలనాయుడు, తాలాడ సన్నిబాబు, కె.పద్మనాభం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పోతనాపల్లిలో జయహో బీసీ

శృంగవరపుకోట: శృంగవరపుకోట మండలం పోతనాపల్లి గ్రామంలో గురువారం టీడీపీ గ్రామ అధ్యక్షుడు కూనిరెడ్డి రాము ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయహో బీసీ కార్యక్రమానికి విశాఖ ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి హాజరుకానున్నారని మండల పార్టీ అధ్యక్షుడు జీఎస్‌నాయుడు తెలిపారు. పోతనాపల్లి, వినాయకపల్లి, సంతగైరమ్మపేట, కృష్ణాపురం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు కార్యకర్తలతో పాటు మండల పరిధిలోని ముఖ్య నేతలు హాజరుకావాలని కోరారు. పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజును ఆహ్వానించామన్నారు.

సకాలంలో పన్నులు చెల్లిస్తే 5 శాతం రాయితీ

రాజాం: పురపాలక సంఘ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల సకాలంలో చెల్లించిన వారికి 5శాతం రాయితీ ఇవ్వనున్నట్టు కమిషనర్ జె.రామప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం ఈనెల 30 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు.

సూపర్‌సిక్స్ పథకాలపై ప్రచారం

తెర్లాం: మండలంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి బేబీనాయన ఆదేశాల మేరకు బుధవారం కుమ్మరిపేట, అంట్లవార గ్రామాల్లో బాబు సూపర్ సిక్స్ పథకాలపై ఆయా గ్రామ తెదపా నాయకులు అవగాహన కల్పించారు. ప్రతి గడప గడపకు వేళ్లి పథకాలపైన అవగాహన కల్పించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను ఒక్కొక్కటిగా వివరిస్తూ, జగన్ చేసే మోసాన్ని తెలియజేశారు. గ్రామ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ కోట అప్పలసత్యనారాయణ, పూడి సత్యం, కోట రాంబాబు, ముచ్చ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ అమలుకు 3 బృందాలు

రామభద్రపురం: ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయడానికి 3 బృందాలను ఏర్పాటు చేశామని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో సభలు, సమావేశాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని సూచించారు. బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకుండా గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

చంద్రబాబును సీఎంగా చేయడమే ధ్యేయం

బాడంగి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బీసీలు వెన్నుదన్నుగా ఉండి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ఉందని జిల్లా టీడీపీ పార్లమెంటరీ బీసీ సాధికారిత కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. బుధవారం తెంటువలసలో జయహో బీసీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తెంటు రవిబాబు, పాలవలస గౌరి, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథనాయుడు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, లచ్చుపతుల సత్యం, పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోటలో టీడీపీ జెండా ఎగరవేస్తాం



ఎస్‌కోటలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న శ్రీభరత్

శృంగవరపు కోట, ఏప్రిల్ 10: నియోజకవర్గంలో టీడీపీ జెండాను ఎగరవేస్తామని విశాఖ పార్ల మెంటు టీడీపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. బుధవారం శృంగవరపుకోట ఆర్‌కే ఫంక్షన్ హాల్ వద్ద విశాఖ పార్లమెంటు టీడీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. స్థానిక నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, గొంప కృష్ణ, ఇటీవల వైసీపీ నుంచి పార్టీలో చేరిన స్థానిక వైస్‌ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, ఇతర మండల స్థాయి నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అందరూ సమ న్వయంతో పని చేసేందుకు చర్చించారు. అనంతరం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంప కృష్ణ మాట్లాడుతూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటే పార్టీకి నష్టం జరుగుతుందని విరమించుకున్నానన్నారు. ఇంతవరకు నాతో ప్రయాణం చేసిన నాయకులు, కార్యకర్తల రాజకీయ భవిష్యత్‌కు ఇబ్బందులు కలగకుండా పార్టీ చూస్తుందన్న నమ్మకం ఉందన్నారు. గొంప కృష్ణకు టిక్కెట్ కేటాయించనందున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడ్డారని, పార్టీకి నష్టం జరుగుతుందని సముదాయించడంతో విరమించుకున్నారని ఎంపీ అభ్యర్థి ఎం.శ్రీభరత్ అన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అందరికీ తగిన గుర్తింపు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి కోళ్ల లలిత కుమారి కోరారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామప్రసాద్ తదితరులు ఉన్నారు.

వైసీపీ పాలనలో గాడి తప్పిన రాష్ట్రం: కోండ్రు



సదస్సులో మాట్లాడుతున్న కోండ్రు

రాజాం: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం గాడి తప్పిందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ విమర్శించారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ పంచాయతీలకు చెందిన 80 వైసీపీ కుటుంబాలు టీడీపీతీర్థం పుచ్చుకున్నాయి. శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో వంగర మండలం సంగాం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, ఎం.సీతారాంపురానికి చెందిన 10, అరసాడకు చెందిన 20, రేగిడి మండలం పోరాం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వారికి కోండ్రు టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గేదెల బాలమురళి, దూబ ధర్మారావు, ఉదయాన మురళీకృష్ణ, బొడ్రోతు శ్రీను, బోను ఆనంద్, నల్లి భాస్కరరావు, లచ్చుభుక్త కృష్ణమూర్తి, మజ్జి వెంకటనాయుడు, బెజ్జిపురపు రవి, ఆవు సూర్యనారాయణ, కోండ్రు బుచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు. ● మండలం రాజీపేట గ్రామంలో వైసీపీని వీడి టీడీపీలో కోండ్రు మురళీమోహన్ సమక్షంలో బుధవారం రాజీపేట గ్రామం నుంచి 30 కుటుంబాలు చేరాయి. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ● **రాజాం రూరల్:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే బీసీలకు పెద్ద పీట వేశారని... వారి అభివృద్ధి, సంక్షేమం కోసం కట్టుబడి పని చేశారని మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ స్పష్టం చేశారు. సంతకవిటి మండలం కాకరాపల్లిలో తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కొల్ల అప్పలనాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో కోండ్రు పాల్గొన్నారు. గట్టి భాను, గట్టి రఘు, గురవాన నారాయ ణరావు, వల్లూరు గణేష్, మహేష్‌బాబు, శ్రీనివాసరావు, రామకృష్ణ, నారాయణ ప్పడు, జనసేన నాయకుడు ఉర్లాపు పోలిరాజు, బీజేపీ నాయకుడు పాలవలస సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే యాదవులకు గుర్తింపు



టీడీపీ యాదవ సంఘ నాయకుల సమావేశం

విజయనగరం రూరల్: విజయనగరంలో యాదవులకు రాజకీయంగా గుర్తింపు ఇచ్చింది టీడీపీయేనని మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ ప్రసాదుల కనకమహాలక్ష్మి చెప్పారు. టీడీపీలో క్రియాశీలకంగా ఉన్న యాదవ సంఘ నాయకులు బుధవారం కనకమహాలక్ష్మి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు తదితరులు మున్సిపల్ ఛైర్మన్‌గా యాదవులకు అవకాశం కల్పించి ప్రోత్సహించారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకుడు ముద్దాడ చంద్రశేఖర్, కాగిత శ్రీనివాస్ యాదవ్, ఈగల రమణ, టీడీపీ నగర అధ్యక్షుడు ప్రసాదుల ప్రసాద్, జిల్లా యాదవ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి ముచ్చి రామలింగ స్వామి, టీడీపీ యాదవ సంఘ నాయకులు కోండ్రు శ్రీనివాసరావు, ఈగల సత్యారావు, పడాల రామకృష్ణ, ఇప్పిలి రామరావు, జోగ చంటి తదితరులు పాల్గొన్నారు.

వివాదాలు సృష్టిస్తే కేసులు

వంగర: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గ్రామాల్లో రాజకీయ వివాదాలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. అరసాడలో బుధవారం రాత్రి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రజలు రాజకీయ కక్షలు పెంచుకోకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించాలన్నారు. ఎవరైనా భయపెట్టినా, ఇబ్బంది కర పరిస్థితులు తలపెట్టినా స్టేషన్ దృష్టికి తెవాలన్నారు. అదే విదముగా ఎవరైనా గ్రామాల్లో అనుమతులు లేకుండా నగదు బదిలీ చేయరాదన్నారు. తగిన బిల్లులు లేకుండా ఎవరైనా అధిక మొత్తాల్లో నగదు తీసుకెళ్తే ఇబ్బందులు పడతారన్నారు.



బొత్స ఇలాకాలో భారీ కుదుపు

● టీడీపీలోకి 'కోట్ల' కుటుంబీకులు



పార్టీలో చేరినవారికి కండువాలు వేస్తున్న కళా, హాజరైన కార్యకర్తలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి)/ చీపురపల్లి, ఏప్రిల్ 10: మంత్రి బొత్స సత్యనారాయణ ప్రాతి నిధ్యం వహిస్తున్న చీపురుపల్లి నియోజక వర్గంలో ఆయనకు ఎదురుగాలి మొద లైంది. మెరకముడిదాం మండలంలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సన్యాసప్పడు కుమా రులు మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడైన కోట్ల మోతీలాల్ నాయుడు, కోట్ల బలరాం నాయుడు, కోట్ల కృష్ణమూర్తినాయుడు వైసీపీని వీడి మాజీ మంత్రి, చీపురుపల్లి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కిమిడి కళావెంకటరావు సమక్షంలో బు ధవారం పార్టీలో చేరారు. వీరితో పాటు పులి గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ తలచుట్ల ఈశ్వరావు, కొత్తకర్ర, గొట్టిపల్లి, వుంటపల్లి, కుమ్మనవలస గ్రామాల వైసీ పీ కార్యకర్తలు, మండల కేంద్రానికి చెందిన మరో 30 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే మండలం గెదెల మరువలస గ్రామానికి చెందిన 300 కు టుంబాలు కూడా కళా వెంకటరావు సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు, టీడీపీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీతి నియమాలను ధ్వంసం చేసిన జగన్



మాట్లాడుతున్న బేబీనాయన

బొబ్బిలి: రాజకీయాల్లో పూర్తిగా నీతి నియమాలను, విలువలను ధ్వంసం చేసిన ఘనతను ముఖ్యమంత్రి జగన్, ఆ పార్టీ నాయకులు మూటగట్టుకున్నారని టీడీపీ అభ్యర్థి బేబీనాయన ఆరోపించారు. తెలుగు యంగ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక హోటల్‌లో కొత్త ఓటర్లతో ముఖాముఖిలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల వ్యక్తిత్వ హననం చేసేందుకు వైసీపీ దిగజారుడు రాజకీయాలు చేసిందన్నారు. ఎంటెక్ చదువుకున్న వారు సైతం ఉపాధి పనులకు వెళ్లాల్సిన దుస్థితి కల్పించారన్నారు. యువత జాగృతమైతే అవినీతి రహిత సమాజం రావడం ఖాయమని అన్నారు. రాష్ట్ర ప్రొఫెషనల్స్ సంఘ అధ్యక్షురాలు పొడపాటి తేజస్వి మాట్లాడుతూ కొత్తగా ఓటు హక్కు పొందిన వారంతా రాష్ట్ర భవిష్యత్ కోసం విచక్షణతో వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా యువ ఓటర్లతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో బేబీనాయన వారందరికీ సమర్థంగా, సావధానంగా సమాధానాలు చెప్పి ఆకట్టుకున్నారు. పార్టీ చేపట్టబోయే అభివృద్ధిపై వివరించారు.

బేబీనాయన ఇంటింటి ప్రచారం

బొబ్బిలి: బొబ్బిలి అసెంబ్లీ టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి బేబీనాయన బుధవారం పట్టణంలోని 15 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జనసేన ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు, సీనియర్ నాయకులు బీసపు పార్వతీచిన్నారావు, రౌతు రామ్మూర్తి, పువ్వల శ్రీనివాసరావు, గంటి గోపాలకృష్ణశర్మ, బొత్స అప్పలు, లంక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



ఎన్నికల నిబంధనలపై సూచనలిస్తున్న ఎంపీడీవో

బాడంగి: ఎలక్షన్ కమిషన్‌ఆదేశాలను పాటించాలని మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ లీడర్ ఆంజనేయులు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, పోలీసు శాఖ, బీఎల్‌వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క పార్టీకి కూడా అధికారులు కొమ్ము కాయవద్దని, ఎన్నికల నిబంధనలు తప్పకుండా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ కొండలరావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి



మాట్లాడుతున్న ఎంపీడీవో

బాడంగి: ఉపాధి పనుల వద్ద విధిగా మంచినీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయా లని ఎంపీడీవో ఆంజ నేయులు ఆదేశించారు. బుధవారం ఫీల్డ్ అసి స్టెంట్లు, టెక్నికల్ అసి స్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపీడీ శ్రీనివాసరావు, ఏపీవో విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

విజినిగిరిలో 'జయహో బీసీ'

జామి: విజినిగిరి గ్రామంలో బుధవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కూటమి అభ్యర్థి కేపీ శ్రీనువాసరావుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులకు శ్రీనివాసరావు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్తలి సూర్యారావు, కొమ్మినేని శ్రీనువాసరావు, సన్యాసప్పారావు, పారసన అప్పయమ్మ, బీజేపీ మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలో రూ.1.83లక్షల పట్టివేత



వాహనదారుడి నుంచి సొమ్ము స్వాధీనం చేసుకుంటున్న రేగిడి ఎస్ఐ

రేగిడి, ఏప్రిల్ 10: ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో ఉంగరాడమెట్ట సెంటర్‌లో బుధవారం ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి రూ. 1.83లక్షల నగదును తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఉంగరాడమెట్ట ఎస్సార్ పెట్రోల్ బ్యాంక్ సి బ్బంది ద్విచక్రవాహనంపై పాలకొండవైపు తీసుకువెళ్తున్న ఈ నగదుకు సరైన ఆధారాలు లేకపోవటంతో జిల్లాపరిషత్ సీఈవో కమిటీకి నివేదించినట్ల ఎస్ఐ వెల్లడించారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదుపై తనిఖీలు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రేజేరులో రెండు చెరకు క్రషర్లు దగ్ధం



దగ్ధమవుతున్న క్రషర్ సామగ్రి, చెరకు పిప్పి కుప్ప

బాడంగి, ఏప్రిల్ 10: మండలంలోని రేజేరు గ్రామంలో గురువారం సాయంత్రం 2 చెరకు క్రషర్లు దగ్ధమైనట్టు సర్పంచ్ బొమ్మినాయుని వెంకటనాయుడు తెలిపారు. క్రషర్లకు సంబంధించిన మోటార్లు, బెల్లం తాయిలు, రేకుల సామగ్రి అంతా కాలి బూడిదైనట్టు క్రషర్ యజమానులు బొమ్మినాయని అప్పలనాయుడు, బొమ్మినాయని రాములు తెలిపారు. సుమారు రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందని వాపోయారు. అగ్నిమాపక శకటం వచ్చినప్పటికీ అప్పటికే నష్టం జరిగిపోయిందన్నారు. వచ్చే ఏడాది కోసం ముడిసరుకుగా దాచుకున్న చెరుకు పిప్పి కుప్పలు కూడా కాలిపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ట్రైన్ ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

సీతానగరం: సీతానగరం మండలం చినభోగిల గ్రామ సమీపంలో బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని ట్రైన్ ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడి వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని, నాచురంగు ఫుల్ హ్యాండ్ టీ షర్టు, నీలం రంగు ట్రాక్ ధరించి ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు నిమిత్తం మృతదేహాన్ని విజయనగరం గవర్నమెంట్ ఆసుపత్రిలో మార్చురీలో భద్రపరిచామన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు విజయనగరం రైల్వే ఎస్ఐ రవివర్మ(9490617089)గాని, బొబ్బిలి రైల్వే ఔట్ పోస్టు ఇంచార్జి ఈశ్వరరావు(9491813166)ను గానీ సంప్రదించాల్సిదిగా ఒక ప్రకటనలో కోరారు.

మద్యం సీసాలు స్వాధీనం

పాలకొండ: నగర పంచాయతీ పరిధిలోని పోస్టు ఆఫీస్ రోడ్డులో ఉన్న వైన్‌షాప్ నుంచి అక్రమంగా 13 మద్యం సీసాలు తరలిస్తుండగా పాలకొం పోలీసులు బుధవారం పట్టుకున్నారు. నెమలాపురి నాగరాజు పాలకొండ నుంచి నందివాడకు ఈ బాటిళ్లను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఎన్‌డీఏ కూటమి విజయం తథ్యం

● టీడీపీ ఎంపీ అభ్యర్థి కలిశెట్టి



మాట్లాడుతున్న కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల ఎన్‌డీఏ కూటమి విజయం తథ్యమని విజయనగరం పార్లమెంటు కూటమి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని ప్రజలను కోరుతామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారన్నారు. విజయనగరం పార్లమెంటు అభ్యర్థిగా తనను ఎంపిక చేయడం.. సామాన్య కార్యకర్తకు ఇచ్చే గుర్తింపుగా భావిస్తున్నట్టు చెప్పారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను గుర్తించి, సంబంధిత ఎమ్మెల్యేల సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మూడు పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) సమన్వయం కుదిరిందని, అన్ని ప్రాంతాల్లోనూ నాయకులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయించారని, మరికొన్ని పనులు వివిధ దశల్లో ఉండిపోయాయన్నారు. వాటి ప్రగతిని సమీక్షించి, పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. ఎంపీగా తాను విజయం సాధిస్తే.. ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానన్నారు.

రోడ్లు, డ్రెయిన్లలకు ప్రతిపాదనలు



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి

బొబ్బిలి, ఏప్రిల్ 10: బొబ్బిలి పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనరు లాలం రామలక్ష్మి ఇంజినీర్లను ఆదేశించారు. వార్డు పర్యటనలో భాగంగా బుధవారం ఆమె మేదరబంద, దేవాంగుల వీధి, కంచరవీధి, అమ్మిగారి కోనేరు గట్టు, శివాలయం వీధి, రత్నాల నగర్, రాజా నగర్‌కాలనీల్లో సమస్యలను పరిశీలించారు. మేదరబంద దగ్గర మేజర్ స్ట్రామ్ వాటర్ డ్రైన్, పాడైన మున్సిపల్ షాపింగ్ కాంపెక్స్ భవనాలకు మరమ్మతులు, రత్నాల నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అంచనాలను రూపొందించాలని ఏఈని ఆమె ఆదేశించారు. వార్డులో పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

శృంగవరపుకోట రూరల్: రాజకీయ పార్టీలు నగదు, మద్యం వంటివి తరలించకుండా మండలంలో ఎక్కడికక్కడ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు వాహనాల తనిఖీని ముమ్మరం చేశాయి. బుధవారం సాయంత్రం పోతనాపల్లి జంక్షన్ వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

రాజాం: గురవాం సమీపంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వాహ నాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. బుధవారం జరిగిన తనిఖీ లలో స్క్వాడ్ అధికారి భాగ్యలక్ష్మి, పోలీసు అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం: అక్రమంగా మద్యం, నగదు తరలించడాన్ని నిరోధించడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని బొబ్బిలి రూరల్ సీఐ ఎస్.తిరుమలరావు తెలిపారు. మండల కేంద్రంలోని చెక్‌పోస్టు వద్ద బుధవారం ఆయన వాహనాలు తనిఖీ చేశారు. ముఖ్యంగా ఒడిశా నుంచి నిషేధిత పదార్థాల రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీలో ఎస్ఐ జ్ఞానప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌కోట రూరల్: పోతనాపల్లి వద్ద..



రాజాంలో..



రామభద్రపురంలో..

పాత్రికేయుడు సీవై చింతామణి జయంతి



చింతామణి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బొబ్బిలి: ప్రముఖ పాత్రికేయుడు చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి 145వ జయంతి వేడుకలను బుధవారం లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకుల దామోధరరావు, పాతిరెడ్డి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శ్రీకళాభారతి ఆడిటోరియం ముందు గల చింతామణి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జర్నలిస్టులంతా ఆయనను ఆదర్శంగా తీసుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని దామోధరరావు హితవు పలికారు.

బాబోయ్.. కుక్కలు

● నిర్మూలించేందుకు చట్టం అడ్డంకి
● ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

గజపతినగరం: నానాటికి పెరిగిపోతున్న గ్రామ సింహాలను నివారించడానికి చర్యలు తీసుకుంటే స్వచ్ఛంద సంస్థలకు సమాధానం చెప్పాలి.. నివారణ చర్యలు తీసుకోకపోతే ప్రజల నుంచి విమర్శలు.. రెండింటి మధ్య అధికారులు ఇరకాటంలో పడుతున్నారు. గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గతంలో ఏటా వాటిని పట్టుకుని వధించేవారు. పలు స్వచ్ఛంద సంస్థలు దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో కుక్కలను వధించిన వారిపై చర్యలు తీసుకున్న ఘటనలు ఎన్నో. 1960 సంవత్సరంలో జంతువుల వధపై రూపొందించిన చట్టాన్ని తిరిగి 2001లో మరింత తీర్చిదిద్ది కేవలం సంతతి వృద్ధి చెందకుండా నివారణ చర్యలు మాత్రమే తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేయడంతో వాటి సంతతి వృద్ధి చెందుతు వస్తోంది. దీంతో ఆయా ప్రాంతాల్లో అధికారులు కుక్కల బెడదపై చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో వీటి సంఖ్య విపరీతంగా పెరిగిపోతూ వస్తుంది. వీధుల్లో మూకుమ్మడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఒక్కోసారి వీటి మధ్య ఘర్షణతో ఎవరిని కాటు వేస్తాయోనని భయాందోన చెందాల్సి వస్తుంది. గజపతినగరం పట్టణంతో పాటు పురిటిపెంట గ్రామ పంచాయతీల్లో కుక్కల బెడదకు రాత్రి సమయాల్లో బయటకు రాలేని పరిస్థితులు ఉన్నాయి. ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో కొన్నింటిని పట్టుకుని జనసంచారం లేని ప్రదేశాల్లో విడిచిపెడుతున్నారు. ఆయా గ్రామాల్లో అక్కడి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. ముఖ్యంగా పిల్లలు కుక్క కాటుకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



గజపతినగరం పట్టణంలో కుక్కల స్వైరవిహారం

చర్యలు తీసుకుంటున్నాం

కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఇదివరకే గజపతినగరం, పురిటిపెంట గ్రామాల్లో దండోరా వేసి, కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకున్నాం. పిచ్చికుక్కలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు కుక్కలను పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించే దిశగా చర్యలు తీసుకుంటాం.

- మంత్రి రమణ, ఈవో, గజపతినగరం పంచాయతీ

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించాలి

● డీఈవో ప్రేమ్‌కుమార్



జలజీవన్ మిషన్ పథకాన్ని పరిశీలిస్తున్న డీఈవో ప్రేమ్‌కుమార్

గజపతినగరం: విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించే దిశగా టోపెల్ పరీక్షా విధానాన్ని అమలు చేస్తున్నట్టు జిల్లా విద్యా శాఖాధికారి ప్రేమ్‌కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టోపెల్ పరీక్షా విధానాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఈ పరీక్షా విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ విధానం వల్ల విద్యార్థుల్లో ప్రతిభను మరింత వెలికి తీయవచ్చునన్నారు. కింద స్థాయిలో ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి మరింత తర్ఫీదు ఇస్తామని తెలిపారు. అలాగే మండలంలోని పాత శ్రీరంగ రాజపురంలో నాడు-నేడు పనుల్లో ఏర్పాటుచేసిన జలజీవన్ మిషన్ పథకాన్ని పరిశీలించారు. రానున్న నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు పాఠశాలలకు వచ్చే సమయా నికి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపా యాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంఈవోలు ఎస్.విమలమ్మ, సాయిచక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కూటమి ప్రభుత్వమే: కళా



ఎస్సీ నాయకులతో మాట్లాడుతున్న కళావెంకటరావు

చీపురుపల్లి: రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళా వెంకటరావు అన్నారు. బుధవారం ఆయన చీపురుపల్లిలో ఎస్సీ సెల్ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కొంతమంది ఎస్సీ సెల్ నాయకులు.. కర్లాంలో ఓ వైసీపీ నాయకుడు తమ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆశా కార్యకర్తను అన్యాయంగా తొలగించారని చెప్పారు. దీనికి కళా స్పందిస్తూ.. త్వరలోనే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని, సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. అనంతరం పట్టణంలో ఉన్న వైశ్య ప్రముఖుల్ని ఆయన కలిసి తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట టీడీపీ నాయకులు రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు, గవిడి నాగరాజు, మహంతి అప్పలనాయుడు, రెడ్డి లక్ష్మణ తదితరులు ఉన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి



అభివాదం చేస్తున్న శ్రీనివాస్

బొండపల్లి: టీడీపీతోనే బీసీల అభి వృద్ధి సాధ్యమని కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కొత్తపాలెం గ్రామంలో మాజీ మండల ఉపాధ్యక్షుడు బొడ్డు రాము, సర్పంచ్ బొడ్డు సత్యవతి ఆధ్వర్యంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, బుద్దరాజు బుచ్చిబాబు, బొండపల్లి మహిళా అధ్యక్షురాలు ముంజేటి పార్వతి, సీనియర్ నాయకులు బోదంకి రమణ, లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు చేరిక

గంట్యాడ: నరవ గ్రామానికి చెందిన పలు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కూటమి అభ్యర్థి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం వీరు టీడీపీలో చేరారు. నరవ మాజీ సర్పంచ్ ఏనుగులు త్రినాథ్ తోపాటు 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. అలాగే గంట్యాడకు చెందిన రఘమండ శ్రీను టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, పార్టీ నాయకులు కొండపల్లి భాస్కర్‌నాయుడు, అల్లు విజయకుమార్, రంధి చినరామునాయుడు, సుంకరి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఏనుగులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

పాలకొండ: విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో 2006వ సంవత్సరంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన లఖరీ అడవి నుంచి ఏనుగుల గుంపు ప్రవేశించిందని, 2009లో పాలకొండ నియోజకవర్గంలోకి ప్రవేశించిందని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకర్లతో మాట్లాడారు. వంశధార, నాగావళి నదుల మధ్య పరివాహక ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ పంటలు, గిరిజన పోడు వ్యవసాయ పంటలను ఏనుగులు ధ్వంసం చేసి, నష్టం చేకూరుస్తున్నాయని అన్నారు. ఏనుగుల కారణంగా రైతులకు, గిరిజన గ్రామాల్లో ఉన్న ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతుందన్నారు. తక్షణమే ఏనుగులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు.

వలంటీర్లకు గుర్తింపు లేదు

గజపతినగరం: గ్రామ వలంటీర్లకు సమాజంలో గుర్తింపులేకుండా పోయిందని పాతబగ్గాం గ్రామానికి చెందిన వలంటీర్ షేక్ పీర్ తన ఆవేదనను వెల్లబుచ్చారు. బుధవారం స్థానిక అల్తి కల్యాణ మండపంలో టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ కలయిక జరిగింది. ఈసందర్భంగా జనసేన పార్టీకి చెందిన షేక్ పీర్ మాట్లాడుతూ తాను రెండు నెలల కిందటే వలంటీర్ ఉద్యోగం వదిలివేశానని తెలిపారు. వలంటీర్లను ఉప యోగించుకోవడమే తప్పా ఎటువంటి గుర్తింపు లేదన్నారు.

ఒకేసారి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

నెల్లిమర్ల: ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాలపై పన్ను ఏప్రిల్ 30వ తేదీలోగా ఒకేసారి చెల్లించినవారికి 5 శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించిందని నగర పంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సామాన్య భాషలో రచనలు ఉండాలి

గజపతినగరం: సామాన్య భాషలో అందరికీ అర్థమయ్యే విధంగా కవితలు, రచనలు ఉండాలని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కె.జగదీష్ అన్నారు. మంగళవారం రాత్రి ఉగాది ఉత్సవాల్లో భాగంగా స్థానిక లయన్స్ ట్రస్ట్ భవనంలో చైతన్య భారతి సంస్థ అధ్యక్షుడు రాంజీ రాజు అధ్యక్షతన కవి సమ్మేళనం, కళా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విశిష్ట అతిథి బెల్లాన నరేన్ ఆధ్వర్యంలో విజయనగరానికి చెందిన రంగస్థల, టీవీ, సినీ నటి, నర్తకి శ్రీమతి మద్దిలసాయి సుప్రియకు ఉగాది పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు అజయ్‌కుమార్, చైతన్య భారతి ప్రధాన కార్యదర్శి బొంతలకోటి శంకరరావు, డాక్టర్ వి.కృష్ణారావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాలకొండ: అగ్ని ప్రమాదాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు అన్నారు. పాలకొండ పట్టణంలోని బరోడా బ్యాంకు కార్యాలయంలో బుధవారం ఆయన అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించే పరికరాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ వి.ప్రదీప్‌కుమార్, అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ ఎల్.అశోక్, ఆపరేషన్ ఆఫీసర్ మహ్మద్ షమ్మద్దీన్, బ్యాంకు కస్టమర్లు పాల్గొన్నారు.

మద్యం సీసాల ధ్వంసం

సీతానగరం: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో 24 కేసులకు సంబంధించి 842 మద్యం సీసాలను అడిషినల్ ఎస్పీ సునీల్ సల్వాన్ సమక్షంలో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణోత్సవానికి తలంబ్రాలు



గోటితో ధాన్యం ఒలుస్తున్న మహిళలు

నెల్లిమర్ల: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానంలో ఈనెల 17న జరుగనున్న శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా సీతారాముల కల్యాణోత్సవంలో వినియోగించేందుకు గోటితో ఒలిచిన తలంబ్రాలను రామతీర్థానికి చెందిన శ్రీరామతీర్థ సేవా సంఘం ప్రతినిధులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే తలంబ్రాల కోసం రసాయనాలు వినియోగించుకుండా సేద్యం చేసిన వరి కంకులను కోసి ధాన్యాన్ని సిద్ధం చేసినట్లు సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సుదర్శనం విజయ్‌కుమార్ తెలిపారు. ఈ ధాన్యాన్ని రామతీర్థం, నెల్లిమర్లతో పాటు ఏపీలోని పలు ప్రాంతాలు, తెలంగాణాలోని పలు ప్రాంతాల్లోని రామభక్తులకు పంపించి గోటితో ఒలిపిస్తున్నట్టు ఆయన తెలిపారు. గోటితో ఒలిచిన తలంబ్రాలను రామనామంతో అలంకరించిన కొబ్బరి బొండాలను, కంత (మధుర పదార్థం)ను 108 కలశాలతో సుమారు 500మంది భక్తులు ఈనెల 15వ తేదీన మేళతాళాలు, భజనలతో, కోలాటాలతో దేవస్థానం అధికారులు, అర్చకులకు అందజేస్తారు.

గిరిజన ప్రాంతాలపై రాజన్నదొర నిర్లక్ష్యం

● కూటమి సాలూరు అభ్యర్థి సంధ్యారాణి



డప్పు కొడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సంధ్యారాణి

సాలూరు రూరల్: గిరిజన ప్రాంతాలంటే మంత్రి రాజన్న దొరకు నిర్లక్ష్యమని కూటమి అభ్యర్థి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండలంలోని గిరిశిఖర గ్రామాలు కరడవలస, నారింజపాడు, బెల్లపాక తదితర గ్రామాల్లో బుధవారం ఆమె ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. వారితో కలసి ఆమె థింసా నృత్యం చేశారు. వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఆమె ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ర్యాలీ చేశారు. టీడీపీ ప్రభుత్వంలో గిరిజనుల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆముదాల పరమేశు, శ్యాం, తొత్తడి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావడం అవసరం

● పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర



పార్వతీపురం: ప్రచారం చేస్తున్న విజయచంద్ర

పార్వతీపురం రూరల్: రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఎంతో అవసరమని కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర అన్నారు. చిన్నమరికి తదితర గ్రామాల్లో బుధవారం టీడీపీ మండల అధ్యక్షుడు బోనదేవి చంద్రమౌళి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పార్టీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, గుంపుస్వామి, ఎం.సత్యనారాయణ, గురజాన చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు. ● **పార్వతీపురం, ఆంధ్రజ్యోతి:** జిల్లా కేంద్రంలోని 2, 28 వార్డుల్లో టీడీపీ నాయకులు బార్నాల సీతారాం, సిరిపురం భాస్కరరావు ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర బుధవారం ప్రచారం చేశారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు బడే గౌరునాయుడు, కోరాడ నారాయణరావు, టీడీపీ నాయకులు జి.వెంక టనాయుడు, జి.రవికుమార్, మజ్జి వెంకటేష్, బోనుదేవి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పల్లెనూ అభివృద్ధి చేస్తా: మాధవి



ప్రచారంలో పాల్గొన్న మాధవి, బంగార్రాజు

డెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గంలో ప్రతి పల్లెనూ అభివృద్ధి చేస్తానని నెల్లిమర్ల నియోజకవర్గ కూటమి అభ్యర్థి లోకం మాధవి తెలిపారు. మండలంలోని నాతవలస, సింగవరం, మహంతిపేట, గుణుపూరు, డెంకాడ గ్రామాల్లో ఈమె బుధవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు టీడీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పతివాడ అప్పలనారాయణ, పల్లె భాస్కరరావు, కలిదిండి పాణిరాజు, ప్రదీప్‌రాజు, సత్యనారాయణరెడ్డి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి


● పాలకొండ అభ్యర్థి జయకృష్ణ



మాట్లాడుతున్న నిమ్మక జయకృష్ణ

పాలకొండ: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ అన్నారు. ఆయన బుధవారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తనను కూటమి అభ్యర్థిగా ప్రకటిం చారని చెప్పారు. నాలుగున్నర ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని మరిచిపో యిందన్నారు. తనతో పాటు టీడీపీ, జనసేన నాయకులు నాగేశ్వరరావు, భూదేవి, తేజోవతి వచ్చి తన గెలుపునకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనసేన నియోజకవర్గ నాయకుడు గర్భాన సత్తిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కున్నన అప్పలనాయుడు, పాలకొండ పట్టణ, మండల అధ్యక్షులు గంటా సంతోష్, గండి రామినాయుడు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జగదీశ్వరి విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న శత్రుచర్ల, జగదీశ్వరి

కురుపాం: కూటమి అభ్యర్థి తోయక జగదీశ్వరి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కోరారు. బుధవారం కురు పాంలో టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగదీశ్వరితో పాటు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీతల గెలుపు నకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వ రి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్, మాజీ ఎంపీ వైరిచర్ల ప్రదీప్ చంద్రదేవ్, తెలుగు యువ త రాష్ట్ర అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మండల కన్వీనర్ కె.వి.కొండయ్య, జనసేన నాయకుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

బాబు ప్రకటనతో వలంటీర్లకు ఆనందం: జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం: టీడీపీ అధినేత చంద్రబాబు వలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చెప్పడంతో వలంటీర్లు ఆనందంగా ఉన్నారని కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి తోయక జగదీశ్వరి తెలిపారు. ఆమె బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వైసీపీ కార్యకర్తలుగా పనిచేయకుండా ఉండే వలంటీర్లను గుర్తించి వారికి తగిన విధంగా రానున్న ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. వలంటీర్లు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ఆమె కోరారు.

ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

క్లుప్తంగా..



చిట్టెలబలో నిరసన చేస్తున్న గిరిజనులు

పాచిపెంట: ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేసి వేతనదారులకు న్యాయం చేయాలని సీఐటీయూ నాయకుడు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. చిట్టెలబలో ఆదివాసీ గిరిజన సంఘ నాయకులు సేబి తిరుపతిరావు, అప్పలస్వామి ఆధ్వర్యంలో గిరిజనులతో సమావేశం నిర్వహించారు. వేతనదారులకు సకాలంలో డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మూటకూడు పంచాయతీ చిట్టెలబ వేతనదారులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

రంజాన్ ప్రార్థనలకు మసీదులు సిద్ధం



విద్యుత్ అలంకరణలో జామియా మసీదు

పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలోని వివిధ మసీదులు గురువారం జరిగే రంజాన్ ప్రార్థనలకు సిద్ధమయ్యాయి. బుధవారం రాత్రి నెలవంకను చూసిన అనంతరం ఉపవాస దీక్షలను ముగించారు. గురువారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నట్టు ముతావళీ సయ్యద్ ఇబ్రహీం తెలిపారు.

టీడీపీలో చేరిక

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: గత ఎన్నికల్లో వైసీపీ తరపున కీలకంగా వ్యవహరించిన వ్యాపార వర్గానికి చెందిన పూసర్ల సాయి టీడీపీలోకి చేరారు. ఈయనకు విజయచంద్ర కండువా వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బార్నాల సీతారామారావు, సిరిపురపు భాస్కరరావు, కోలా మధుసూదనరావు, డాక్టర్ భాను ప్రసాద్ పాల్గొన్నారు.

మండల నాయకులతో సమావేశం

సీతానగరం/ బలిజిపేట: స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి బోనెల విజయచంద్ర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కష్టపడి తనను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల పరిశీలన



గర్భిణులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జగన్నాథరావు

కొమరాడ: కొమరాడ, కేఆర్‌బీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి బి.జగన్నాథరావు బుధవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఏ) కార్యక్రమంలో భాగంగా గర్భిణులతో ముఖాముఖి మాట్లాడారు. సేవలు ఏ విధంగా అందుతున్నాయోనని ఆరా తీశారు. శిశు మరణాలు, మాతృ మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొమరాడ, కేఆర్‌బీ పురం పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు కొలతలు ఇచ్చి పనులు చేయించాలి

● ఉపాధి ఏపీడీ శ్రీహరిరావు



మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీడీ శ్రీహరిరావు

గరుగుబిల్లి: ఉపాధి వేతనదారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టుబాటయ్యేలా సాంకేతిక సహాయకులు ముందస్తు కొలతలు ఇచ్చి పనులు చేయించాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీహరిరావు అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి 1.79 లక్షల మంది వేతనదారులు ఉపాధి హామీ పనుల్లో పాల్గొనేలా చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఏపీవో ఎం.గౌరీనాథ్ జేఈ డి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గరుగుబిల్లి: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ప్రతి పని వద్ద సౌకర్యాలను కల్పిస్తున్నట్టు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో 'వేతనాల్లేవ్ - సౌకర్యాలు లేవ్' శీర్షికన వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల వరకు ప్రతి వేతనదారునికి వేతనం ఖాతాల్లో జమ చేశామన్నారు. గొట్టివలస, రావుపల్లి, ఇతర పంచాయతీల్లో పనులను పరిశీలించామని తెలిపారు. మార్చి నెలలో చేసిన పనికి మాత్రం వేతనం జమ కావలసి ఉందన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు



సిబ్బందికి సూచనలు చేస్తున్న సీఐ హరికృష్ణ

వీరఘట్టం: ఎన్నికల సమయంలో విధుల్లో అలసత్వం వహించవద్దని సీఐ హరికృష్ణ సిబ్బందికి హెచ్చరించారు. వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌ను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రాజకీయ పార్టీల ప్రచారాల్లో అలజడులు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. పాలకొండ సబ్ డివిజన్ పరిధిలో 495 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. పాలకొండ నియోజకవర్గంలో 287, కురుపాం నియోజకవర్గంలో 208 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. వీటిలో క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు 31 ఉన్నాయని తెలిపారు. నాలుగు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, బత్తిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు, కురుపాం పోలింగ్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఎల్విన్‌పేట పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఒకటి ఏర్పాటు చేశామని వివరించారు. ఎన్నికల సమయంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, డ్రైండ్రైవర్ కేసులు కూడా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్‌కే ఫక్రుద్దీన్, ఏఎస్ఐ కృష్ణంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సీతారాముల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

గరుగుబిల్లి: కొంకడివరం పంచాయతీ సీతారాంపురం గ్రామంలో ఈనెల 12వ తేదీ నుంచి శ్రీసీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలు, కల్పవృక్షం పునః ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. 12న సాయంత్రం 4 గంటల నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 13న ఉదయం శ్రీసీతారామ లక్ష్మణ, ఆంజనేయ ఉత్సవ విగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవాలు, కల్ప వృక్షం ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

పనివేళలు సక్రమంగా పాటించేలా చూడాలి

మక్కువ: వేతనదారులు సక్రమంగా పని వేళలు పాటించేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో దేవకుమార్ ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు సౌకర్యాలు కల్పించాలన్నారు. వేతనదారులు గరిష్ట వేతనం పొందే విధంగా సమయానికి పనికివచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో ఈశ్వరమ్మ, ఈసీ వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వగ్రామంలో జయకృష్ణ పూజలు

వీరఘట్టం: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలకొండ ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన తర్వాత నిమ్మక జయకృష్ణ మొదటిసారి తన స్వగ్రామం ఎస్.రాజపురాన్ని బుధవారం చేరుకున్నారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన వారితో కలిసి గ్రామంలోని వివిధ ఆలయాలను దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్, జామి లక్ష్మీనారాయణ, చింత ఉమా, హరి తదితరులు పాల్గొన్నారు.